ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.3, కనిష్ఠం 19.7



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

గురువారం 30 జనవరి 2025

- ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూలు విడుదల
- మార్చి 29తో ముగియనున్న జీవన్‌రెడ్డి, రఘోత్తమరెడ్డిల పదవీ కాలం
- అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుపై సర్వత్రా ఉత్కంఠ
- ఎమ్మెల్సీ పదవులపై భారీ ఆశలు పెట్టుకుంటున్న పలువురు నేతలు
- ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు
- జిల్లాలో మొత్తం 14,586 మంది ఓటర్లు

ఇక.. మండలి పోరు



ఆదిలాబాద్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడెప్పుడా అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ బుధవారం విడుదలయ్యింది. 2025 మార్చి 29తో మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డిల పదవి కాలం ముగియనుంది. ఈ రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేసి 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. ఫిబ్రవరి 13న నామినేషన్ల ఉప సంహరణ, 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఓట్ల లెక్కింపును చేపడుతారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 14,586 ఉండగా.. ఇందులో మహిళ ఓటర్లు 4482, పురుషులు 10104 ఉన్నారు. గత కొద్ది రోజులుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలువురు ఆశావహ నేతలు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం పలువురు విద్యావంతులు పోటాపోటీ ప్రయత్నాలు మొదలు పెట్టారు. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేసేందుకు పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. నేటినుంచే ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. అయితే ప్రస్తుతం ఉన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డిల మార్పుపై రాజకీయవర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎమ్మెల్సీ స్థానాలపై గురి

గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా గత కొద్ది రోజులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు ఆశాజహ అభ్యర్థులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తూ విస్తృత ప్రచారాన్ని చేపడుతున్నారు. జిల్లా కేంద్రాలలో ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లను ఏర్పాటు చేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును తమకే వేయాలని ప్రచారానికి దిగుతున్నారు. పలు సంఘాలు పట్టభద్రులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమను గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారు. ఎలాగైనా ఎమ్మెల్సీగా గెలిచేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచేందుకు విద్యావేత్తలు ప్రసన్న హరికృష్ణ, అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి, ట్రస్మా నుంచి యాదగిరి శేఖర్‌రావు, మాజీ డీఎస్పీ ముకుందం గంగాధర్, పులగం రాఘవేందర్, బీజేపీ నుంచి అంజిరెడ్డిలు ఆసక్తి చూపుతున్నారు. అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్టీయూటీఎస్ నుంచి వంగ మహేందర్‌రెడ్డి, తపాస్ బీజేపీ మద్దతుతో మల్క కొమురయ్య, సీపీఎస్ ఉద్యోగుల మద్దతుతో ఇన్నారెడ్డిల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. తమకున్న పరిచయాలు, పలుకుబడితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెజార్టీని సాధించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు.

కాంగ్రెస్ మద్దతు ఎవరికీ..!!

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు ఎవరికన్నదే హాట్‌టాపిక్‌గా మారింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైన ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదివరకే మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలలో నియోజక వర్గాల వారీగా సమావేశాలను నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ఎమ్మెల్యేల మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. దాదాపుగా ఆయన అభ్యర్థిత్వాన్నే కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మళ్లీ అవకాశం వస్తుందా? లేదా? అనేది పార్టీలో చర్చనీయాంశంగా మారిందంటున్నారు. అయితే ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్‌రెడ్డి కూడా పట్టభద్రుల

(తరువాయి 6వ పేజీలో...)

డిసెంబరు 30 2024 వరకు జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల తుదిఓటరు జాబితా వివరాలిలా..

	మహిళలు	పురుషులు	మొత్తం
ఉట్నూర్	608	1,441	2,049
ఆదిలాబాద్	3,874	8,663	12,537
మొత్తం	4,482	10,104	14,586

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ఇలా..

- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ
- ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన
- ఫిబ్రవరి 13న నామినేషన్ల ఉపసంహరణ
- ఫిబ్రవరి 27న పోలింగ్
- మార్చి 3న ఓట్ల లెక్కింపు



నేటి నుంచి ఎన్నికల కోడ్ అమలు

నేరడిగొండ, జనవరి 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినందున గురువారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఎంపీడీవో రాజ్‌వీర్ తెలిపారు. నేటినుంచి మార్చి 3వరకు రాష్ట్రంలో ఉన్న 10 ఉమ్మడి జిల్లాల్లో ఏడు ఉమ్మడి జిల్లాల్లో ఎన్నిల కోడ్ అమలు ఉంటుందని, ఎటువంటి అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు అవకాశం లేదన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

జైనథ్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో గురువారం నుంచి కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జైనథ్ సొసైటీ సీఈవో జి.గంగన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి హాజరవతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జైనథ్, బేల రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): యుక్త వయసులో బాలబాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని, తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సిబ్బంది కృష్ణవేణి అన్నారు. బుధవారం బంగారిగూడలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కృష్ణవేణి నెలసరి శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, సఖి కేంద్రం సిబ్బంది లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు ఆత్మీయ భరోసా కల్పించాలి

తలమడుగు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అర్హులైన లబ్ధిదారులు అందరికీ లబ్ధి చేకూర్చేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఉపాధి పనులు వచ్చిన కూలిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కల్పించేలా చూడాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో చేపడుతున్న నర్సరీ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబు కాడ ఉన్నా కూలీలందరికీ వేసవికాలంలో పనులు కలిఁంచాలని సూచించారు. అంతేకాకుండా ఉపాధి హామీ పనుల్లో ఎ లాంటి అక్రమాల చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టావో ఎంపీడీవో చం ద్రశేఖర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీస్, ఏపీవో మేఘమాల, ఉపాధి పథకం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతన మండలాల్లో ఏర్పాట్ల పరిశీలన

- బోరజ్‌లో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్
- సోనాలను సందర్శించిన ఆర్డీవో



భోరజ్‌లో నూతన కార్యాలయాన్ని పరిశీలిస్తున్న శ్యామలదేవి



సోనాలలో అధికారులతో మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఆర్డీవో

జైనథ్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): భోరజ్ మండల నూతన తహసీల్దార్ కార్యాయియలాన్ని ఈలనె 31వ తేదీన రాష్ట్ర ఇన్‌చార్జి మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి, బుధవారం భోరజ్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని భోరజ్ ఎంపీడీవో కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఆర్డీఓ వినోద్, మండల తహసీల్దార్ శ్యాసుందర్, ఆర్ఐ భరత్‌ద్వాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని సోనాల గ్రామం నూతన మండలం ఏర్పాటు కావడంతో అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. బుధవారం ఉదయం సోనాల లో ఏర్పాటైన ఎంపీడీవో తహసీల్దార్ కార్యాలయాలను ఆర్డీవో సందర్శించి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఇందులో తహసీల్దార్ సుభాష్‌చంద్ర, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, గ్రామ పెద్దలు ఉన్నారు.

నువ్వుల సాగులో మెలకువలు పాటించాలి

- జిల్లా ఉద్యానవన వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీధర్ చౌహాన్

సిరికొండ, జనవరి 29(ఆంధ్రజ్యోతి): వేసవిలో నువ్వు పంట సాగులో సరైన మెలకువలు పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ఉద్యానవన వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీధర్ చౌహాన్ అన్నారు. బుధవారం మండలంలోని రాజంపేట్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ, విశ్వవిద్యాలయం మరియు అఖిల భారతీయ నువ్వుల సమన్వయ పరిశోధన పథకంలో భాగంగా నువ్వు పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద గిరిజన రైతులకు ఉచితంగా నువ్వుల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ చౌహాన్ మాట్లాడుతూ.. వేసవికాలంలో రెండు మూడు తడులు ఇవ్వగల్గిన ప్రాంతాల్లో నువ్వు పంట సాగు చేసి, రైతులు మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. నువ్వుల నూనెకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతుల ద్వారా మన దేశం అధిక ఆదాయాన్ని అర్జిస్తున్నామన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రెండో పంటగా డిసెంబర్ చివరి వారం నుండి జనవరి చివరి వారం వరకు నువ్వులను విత్తుకోవచ్చని తెలిపారు. ఈ విత్తనాలను సకాలంలో విత్తడం, చీడపీడల నివారణలో సమగ్ర యాజమాన్య పద్దతులు చేపడితే మంచి దిగుబడిని తీయవచ్చని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ పద్మజ, డాక్టర్ అనిత, డాక్టర్ ఎస్.బలరాం, డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో ఎం.రవీందర్, మండల వ్యవసాయ అధికారి రాథోడ్ శ్రద్ధ రాణి, ఏఈవోలు ప్రవీణ్ కుమార్, రోషిణి, రెవెన్యూ అధికారి రాజేశ్వర్, మాజీ సర్పంచ్ అనిల్‌కుమార్, కారోబారి నాగోరావ్, పెద్దసంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు నువ్వుల విత్తనాలు పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం కరాటే అవసరం



బోథ్‌లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్

- ప్రభుత్వ పాఠశాలల్లో కరాటేపై ప్రత్యేక తరగతులు

బోథ్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని కస్తూర్బా పాఠశాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆదర్శ పాఠశాలలలో విద్యార్థులకు కరాటే నేర్పేందుకు ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంది. ఇటీవల ప్రభుత్వం నుంచి కరాటే శిక్షణపై తరగతులు నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయి. దీంతో కరాటే శిక్షకుడు రవి ఆదర్శ పాఠశాలలో విద్యార్థినులకు కరాటేపై అవగాహన కలిగించే విధంగా గురుకుల పాఠశాల విద్యార్థినులతో కార్యక్రమాన్ని నిర్వహించి కరాటే ఆవశ్యకతపై విద్యార్థులు వివరించారు. బాక్సింగ్ తోపాటు ఫిట్నెస్‌పై తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు తెలిపారు. కరాటే తరగతులు నిర్వహిస్తున్నందున విద్యార్థినులంతా ఒక గంట పాటు కరాటే నేర్చుకొని ఆత్మ రక్షణ కోసం వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

- విద్యార్థులకు కరాటే శిక్షణ

ఉట్నూర్: మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం నుంచి కరాటేలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి కరాటే దోహదపడుతుందని కరాటే శిక్షకుడు బండారి రమేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాగోబాను దర్శించుకుంటున్న భక్తులు

ఆధ్యాత్మిక వైభవంగా నాగోబా ఆలయం

- నాగోబా సన్నిధిలో 54 మంది కొత్త కోడళ్ల బేటింగ్
- నేడు పెర్సాపేన్, బాన్‌పేన్‌లకు పూజలు
- రేపు నాగోబా దర్బార్

7లో



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ప్రతిరోజూ దరఖాస్తుల స్వీకరణ

- ప్రజావాణి సెంటర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఆదిలాబాద్ రూరల్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రారంభమైన పైలెట్ ప్రాజెక్టు ప్రజావాణి ప్రతి మండలంలో సహాయ కేంద్రం ద్వారా ప్రతీరోజు అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. అర్జీల స్వీకరణకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయంలో ప్రజావాణి ఫెసిలిటీ సెంటర్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

గిరిజన విద్యాభివృద్ధికి టీచర్లు అంకితభావంతో పనిచేయాలి : ఎంపీ

ఉట్నూర్, జనవరి 29(ఆంధ్రజ్యోతి); గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే గిరిజన విద్యారంగం అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ గోడం నగేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల ఆవరణలో రూ.98 లక్షలతో మంజూరైన డార్మెటరీ నిర్మాణానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తున్నందున గిరిజన విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత అధికారులుగా ఎదగాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టికల్ 275 కేంద్ర నిధుల ద్వారా ఆశ్రమ పాఠశాలలో అదనపు పనులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అలాగే, మండలంలోని లాల్‌టెక్డి, ఏంద ఆశ్రమ పాఠశాలలో మంజూరైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీడీ వసంతరావు, హెచ్ఎం మల్కు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యశోద, ఏఎంసీ వైస్ చైర్మన్ వసంతరావు, డీసీసీబీ డైరెక్టర్ ఎస్పీ రెడ్డి, అబ్దుల్ ఖయ్యూం, రాజేష్ నాయక్, మొహమ్మద్ ఇక్బాల్, లింగంపల్లి చంద్రయ్య, దూట రాజేశ్వర్, నందం, మరుసుకోల తిరుపతి, అబ్దుల్ కైసర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

'పద్మశ్రీ అవార్డులు బీజేపీ జాగీరా?'

ఆదిలాబాద్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డులు బీజేపీ జాగీరా? అని మాజీ మంత్రి జోగు రామన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాగాయకుడు గద్దర్‌పై కేంద్ర మంత్రి బండిసంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకులు ద్వంద నైఖరతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ గద్దర్‌కు పద్మశ్రీ అవార్డును ఇచ్చేది లేదని బహిరంగంగానే ప్రకటించగా.. స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ అవార్డుల ప్రకటనలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని, గద్దర్‌పై వ్యక్తిగత విభేదాలు లేవని ప్రకటించడం చూస్తుంటే ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. బీజేపీ నాయకులు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ఇందులో ప్రహ్లాద్, నారాయణ, పలువురు పార్టీ నేతలున్నారు.

సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపు

తాంసి, జనవరి 29(ఆంధ్రజ్యోతి): రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కాని భూములను బుధవారం గుర్తించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో గుర్తించిన భూముల వివరాలను ఆయా గ్రామ పంచాయతీల్లో అతికించారు. జాబితాలో ఏమైనా లోటుపాట్లు ఉంటే వారివారి గ్రామాల్లో జరిగే గ్రామసభల్లో పేర్కొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రాఘవేంద్ర, కారోబారి సుభాష్, తదితరులు ఉన్నారు.



వీవో సంఘాలను ఇంటర్నల్ ఆడిట్ చేస్తున్న సెర్ప్ అధికారులు

మహిళా సంఘాలపై సోషల్ ఆడిట్

తలమడుగు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): తలమడుగు మండల కేంద్రంలో వసుంధర మండల సమైక్య కార్యాలయంలో బుధవారం డిఆర్డిఏ సేర్ప్ అధికారులు వివో సంఘాలపై ఇంటర్నల్ సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం నరేందర్ మాట్లాడుతూ వివో సంఘాల్లో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా ఇంటర్నల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మహిళా సంఘాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను సద్వినియోగపరుచుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని సూచించారు. అంతేకా మహిళా సంఘాలకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఆన్‌లైన్ పొందుపరచాలని సూచించారు. ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసి లావాదేవీలపై చర్చించాలని సూచించారు. అనంతరం మండలంలో ఆయా గ్రామాల్లో గల వీవో సంఘాల రిజిస్టర్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, ఫైనాన్స్ ఆడిట్ అధికారులు, ఐకేసీ సీసీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపనకు పోచమ్మ విగ్రహం సిద్ధం

బోథ్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కొట్టాల పోచమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపనకు సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. దీనిలో భాగంగా ఫిబ్రవరి 1వ తేదీ వరకు రెండు రోజుల పాటు కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. కార్యక్రమానికి భక్తులను, గ్రామస్థులను రావాల్సిందిగా ముమ్మర ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో భక్తులు సైతం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు.

'కార్మికులను ఇబ్బంది పెడితే ఊరుకోం'

నేరడిగొండ, జనవరి 29(ఆంధ్రజ్యోతి): వేతనాల్లో కోతల పేరిట టోల్ ప్లాజా కార్మికులను కాంట్రాక్టర్ ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టోల్ ప్లాజా కార్మికులు సాబ్లే సంతోష్‌సింగ్‌ను కలిసి వారి సమస్యలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఎల్లప్పుడు టోల్ ప్లాజా కార్మికులకు అండగా ఉంటుందని అధైర్యపడోద్దని అన్నారు. తమ అవసరం ఎప్పుడొచ్చినా కూతవేటు దూరంలో ఉంటామని చెప్పారు. జీతాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియేడల తరువాత జరిగే పరిణామాలకు కాంట్రాక్టరే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాక్రే శేఖర్, రాజేందర్‌రెడ్డి, దీపక్, రాజేశ్వర్, మనోజ్, రోల్ మామడ టోల్ ప్లాజా ఎంప్లాయిస యూనియన్ అధ్యక్షులు నక్క లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గోవన్‌సింగ్, సురేందర, చంద్రశేఖర, హైమద్, ధనరాజ్, టోల్ ప్లాజా కార్మికులు, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

నార్నూర్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): గాదిగూడ మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మాజీ ఎంపీపీ ఆడ చంద్రకళ రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ మర్సోనే యోగేష్ భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యురాలు కోవ లక్ష్మి సహకారంతో రూ.14 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ ఆత్రం నాగోరావ్, మాజీ సర్పంచ్ జైవంత్ రావు, సిడాం దేవ్‌రావ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి



గ్రామస్థులతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గెలుపొందిన జట్టుతో ఎమ్మెల్యే

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఇస్పూర్ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ అన్నారు. మండలంలోని ఇస్పూర, గోండుగూడ గ్రామస్థులు బుధవారం బోథ్ ఎమెమల్యే అనిల్ జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో గల పలు సమస్యల గురించి వివరించగా.. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులను పిలిపించి గ్రామస్థుల ముందే సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

● క్రీడల్లో గెలుపోటములు సహజం

నేరడిగొండ/బోథ్: క్రీడల్లో గెలుపోటములు సహజమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ మండలంలోని దన్నూర్ గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి చొరవతో జరుగుతున్న అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి గెలుచుకున్న దన్నూర్ ఫ్రెండ్స్ యూత్‌కి మొదటి బహుమతిగా రూ.25 వేలు, టోఫీ అలాగే రెండవ బహుమతి దక్కించుకున్న అంబేద్కర్ యూత్‌కి రూ.15 వేలు, ట్రోఫీని గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బహుమతుల దాత బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్‌ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులకు తన సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. యూత్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, యువ నాయకులు బాపూరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

● కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

జైనథ్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజా బలంతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో నాలుగు పథకాలు అమలైన సందర్భంగా బుధవారం జైనథ్ మండలంలోని పిప్పర్‌వాడ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇన్‌చార్జి డప్పు వాయించి వృద్ధులు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను వర్తింపజేస్తామని డప్పు వాయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావ్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, జైనథ్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.ఆశన్న, జైనథ్ ఆలయ కమిటీ చైర్మన్ రుకేష్‌రెడ్డి, గడ్డం జగదీష్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

● ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

ఆదిలాబాద్ రూరల్: ఆదిలాబాద్ నియోజకవర్గంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు, ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పిప్పల్‌దరి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



పిప్పర్‌వాడలో వృద్ధురాలితో మాట్లాడుతున్న కంది శ్రీనివాస్ రెడ్డి

పేస్కేల్ అమలు చేయాలి : జేఏసీ నాయకులు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ ఉద్యోగుల నిరసన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఉపాధి హామీ ఉద్యోగ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా జిల్లాకేంద్రంలోని డీఆర్డీఏ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం


బోథ్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కల కృషితో మండలంలోని రైతులకు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు న్యాయం చేశారని పేర్కొంటూ బుధవారం పొలాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ విశ్వరూపటేల్‌లు మాట్లాడారు.

ఇక 'మండలి' పోరు!!

(5వ పేజీ తరువాయి...)

స్థానం నుంచి కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసే అవకాశాలు లేక పోలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం నుంచి మళ్లీ కూర రఘోత్తంరెడ్డికే అవకాశం దక్కుతుందా? లేదా? పీఆర్టీయూ టీఎస్ నుంచి వంగ మహేందర్‌రెడ్డి బరిలో ఉంటారా? అనేది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ అధికార పార్టీ కావడంతో ఎక్కువ మంది ఆ పార్టీ మద్దతుతోనే ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు ఎవరికి దక్కుతుందో? వేచి చూడాల్సి ఉంది.

ఏసీబీకి చిక్కిన సాంపూర్ పశువైద్యాధికారి



ఏసీబీకి పట్టుబడిన అధికారి రాథోడ్ రమేష్

ఉట్నూర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ఉట్నూర్ మండలంలోని స్థాంపూర్ గ్రామ పశు వైద్యాధికారి రాథోడ్ రమేష్ బుధవారం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఇదే ఆస్పత్రిలో పనిచేసిన ఉద్యోగికి ఎన్‌వోసీ ఇచ్చేందుకు రాథోడ్ రమేశ్ రూ.25 వేలు డిమాండ్ చేశాడు. చివరకు ఇద్దరి మధ్య రూ. 15వేలకు ఒప్పందం కుదిరింది. అయితే లంచం ఇవ్వడం ఇష్టం లేని సదరు ఉద్యోగి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ముందస్తు పథకం ప్రకారం.. బుధవారం పశు వైద్యాధికారి రాథోడ్ రమేష్‌కు సదరు ఉద్యోగి కార్యాలయంలో రూ. 15వేల లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం రాథోడ్ రమేష్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

టైర్ పంక్చర్ దుకాణంలో అగ్నిప్రమాదం

బోథ్, జనవరి 29(ఆం ధ్రజ్యోతి): సోనాల మండలకేంద్రంలోని టైర్ పంక్చర్ దుకాణంలో బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ ప్రమాదంలో స్థానికుడు మహమ్మద్‌కు చెందన టైర్ పంక్చర్ దుకాణంలో ఉదయం పొగతో కూడిన మంటలు రావడంతో స్థానికులు ఆయనకు సమాచారం ఇచ్చారు. దీంతో మహమ్మద్ అక్కడి వచ్చి చూడగా దుకాణంలో వస్తుసామగ్రి కాలిబూడిదయ్యాయని బాధితుడు వాపోయారు. ఈ ప్రమాదంలో రూ.లక్ష 80వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బోరుమన్నారు. ఈ మేరకు మహమ్మద్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

'వాహనాల్లో పరిమితికి మించి వద్దు'

బోథ్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు పరిమితికి మించి జనాన్ని వాహనాల్లో ఎక్కించుకోవద్దని బోథ్ సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్‌లు సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆటో డ్రైవింగ్ చేసేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అంతేగాక వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి ఉండాలని లేకుంటే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అసభ్యకరంగా ప్రవర్తించిన మాట్లాడిన కేసులు తప్పవన్నారు. ఆటోలలో డెక్కులను స్పీకర్లను వినియోగించవద్దని నిబంధనలతో ఆటోలు నడపాలని సూచించారు.



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ

హనుమాన్ ఆలయంలో చోరీ

సోన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని న్యూ బొప్పారంలోని హనుమాన్ ఆలయంలో మంగళవారం రాత్రి 9 గంటలకు పూజారి ఓజాస్వామి గుడికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. కాగా రాత్రి 10 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని దొంగ ఆలయంలో చొరబడి ఆలయం ముందు ఉన్న హుండీని పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను దొంగిలించుకుపోయాడు. పూజారి ఓజాస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోన్ ఏఎస్సై హైమద్ హుస్సేన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా పీసీసీ మాజీ అధ్యక్షుడు నర్సారెడ్డి వర్ధంతి

సారంగాపూర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో గల స్థానిక రాజీవ్ కాటన్‌యార్డ్‌లో బుధవారం కాంగ్రెస్ నాయకులు మాజీ పీసీసీ నర్సారెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, సొసైటీ చైర్మన్ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌హాది, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు దరథ్ రాజేశ్వర్, రాజ్‌మహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బి.నర్సయ్యలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రజలకు చేసినటువంటి సేవలను కొనియాడారు. అనంతరం ప్రజాప్రతినిధులు, రైతులు స్వర్ణ ప్రాజెక్టుకు దివంగత మాజీ పీసీసీ నర్సారెడ్డి పేరును పెట్టాలని తీర్మానం చేసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావుకు తీర్మాన పత్రాన్ని అందజేశారు. దీంతో ఆయన సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, నారాయణరెడ్డి, నర్సారెడ్డిలతో పాటు నాయకులు ఉన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి

దస్తురాబాద్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం గత 3 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మండల ఉపాధి హామీ ఉద్యోగులు అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ గోపాల్ కిషన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం మొదలు పెట్టిన నాలుగు సంక్షేమ పథకాల్లో ఒకటైన ఆత్మీయ భరోసా పథకం విజయవంతానికి కష్టపడి పని చేశామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పనులు చేస్తున్నామన్నారు. నిత్యావసర సరుకుల కోసం స్నేహితులు, బంధువుల దగ్గర అప్పు చేయాల్సి వస్తోందని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే బంగారు భవిష్యత్తు

ముథోల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ఆత్మవిశ్వాసం, పట్టుదలతో చదువుతే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మానసిక నిపుణులు అడ్డిగా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ తరగతుల్లో మాట్లాడారు. విద్యార్థి కర్తవ్యం ఏమిటి, ఎలా చదువులో రాణించాలని అనే అంశాలపై అవగాహన కల్పించారు. అమ్మానాన్న కన్న కలలను సాకారం చేయాలన్నారు. క్రమశిక్షణ, పెద్దలపై గౌరవం ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, భీమ్‌రావు దేశ్‌ముఖ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

తానూర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఏల్వీ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సాయంత్రం అల్పాహారాన్ని ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎంఈవో నరేందర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందునా, ప్రత్యేక తరగతుల కోసం విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ప్రారంభించినట్లు తెలిపారు. పరీక్షలు ముగిసేంత వరకు అల్పాహారం కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఎస్‌ఏ ఇంగ్లీసు ఉపాధ్యాయులు, ఎస్టీయూ డిస్ట్రిక్ట్ పసిడెంట్ భూమన్నయాదవ్ దాతాగా నిలిచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ముథోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతా

● ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్

బైంసా, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ప్రణాళిక బద్ధమైన విధానాల ద్వారా నియోజకవర్గ పరిధిలో అన్ని రకాల విద్యా సంస్థలను నెలకొల్పి ముథోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ అన్నారు. బుధవారం భైంసాలోని గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కీర్తిశేషులు కాశీనాథ్ బచ్చువార్ జ్ఞాపకార్థం శివ శంకర్ కిరాణా అండ్ ఫర్టిలైజర్స్ సౌజన్యంతో నిర్వహించిన డివిజన్ లెవల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యా వ్యవస్థను మెరుగుపర్చేందుకు గాను బాధ్యతాయుతమైన విధానాల ద్వారా పాటు పడుతున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన కేంద్రాల్లో వివిధ ఉన్నత విద్య సంస్థలను ఏర్పాటు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. భైంసాలోని గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కళాశాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాననీ తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల పోటీల్లోనూ పట్టు సాధించి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలన్నారు. క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగడమే కాకుండా దేహదారుఢ్యం చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా శివశంకర్ కిరాణా అండ్ ఫర్టిలైజర్స్ నిర్వాహకుడు శివ బచ్చువార్, కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్యతో కలిసి ఎమ్మెల్యే రామారావు పటేల్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఇందులో బిజెపి ప్రతినిధులు బాజీరావు, యనుపోతుల మల్లేశ్వర్, రావుల పోశెట్టి, ఎంసీటీ చైర్మన్ డా. నగేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా. జే. ఓంప్రకాష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పాటిల్

గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ నిరసనలు

● బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్

బైంసా, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ప్రజానౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ భైంసాలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చేపట్టిన నిరసనలు హోరెత్తాయి. బుధవారం సాయంత్రం భైంసాలోని బస్టాండ్ ఎదుట ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ముథోల్ నియోజక వర్గ అధ్యక్షులు శంకర్‌చంద్రే ఆధ్వర్యంలో సమితి శ్రేణులు ఆందోళనలు చేపట్టాయి. బండి సంజయ్ వ్యాఖ్యలను తప్పుపడుతూ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ముథోల్ నియోజక వర్గ అధ్యక్షులు శంకర్ చంద్రే మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ముందుగా తాను గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకోవాలన్నారు.ఇదే క్రమంలో బహిరంగ క్షమాపణలు చెప్పి కేంద్ర మంత్రి పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చేపట్టిన నిరసన కార్యక్రమాలకు భైంసా పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షాహిద్ మద్దతు ప్రకటించారు. నిరసన కార్యక్రమాల్లో పాల్గొని కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని గద్దరు కుటుంబానికి బహిరంగ క్షమాపణలు చేప్పాలన్నారు.



భైంసాలో నిరసన ప్రదర్శనలు చేపడుతున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



దిలావర్‌పూర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని దిలావర్‌పూర్ ఎస్సై లోక సందీప్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై ఎస్సై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోజురోజుకు సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులు పంపే మోసపూరితమైన లింకుల పైన క్లిక్ చేయడం వల్ల మన అకౌంట్‌లోని డబ్బులు ఖాళీ అవుతాయన్నారు. వివిధ రకాల కంపెనీల పేరుతో వచ్చే లింకులను ఎట్టి పరిస్థితిలో క్లిక్ చేయొద్దన్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా కొంత మంది విద్యార్థులు లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకొని, అధిక వడ్డీ చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. ఏ సమస్య ఉన్నా మన తల్లిదండ్రులకు చెప్పుకోవాలే గాని అనవసరంగా లోన్ యాప్‌లను ఆశ్రయించవద్దన్నారు. అపరిచిత వ్యక్తులు చెప్పే మాయ మాటలను నమ్మవద్దన్నారు. అలాగే మన స్మార్ట్ ఫోన్‌లలో అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కృష్ణ, సీనియర్ అధ్యాపకులు ఆనందం, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

4 నుంచి నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

నిర్మల్ అర్బన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ఫిబ్రవరి 4, 5 తేదీల్లో భద్రాచలంలోజరిగే పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు వాగ్మారే మహేందర్ కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పీడీఎస్‌యూ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌కు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌కు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు పవర్ కిరణ్, నాయకులు విక్రమ్, నితిన్, అద్విత్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలని ఉపాధి హామీ సిబ్బంది వినతి

భైంసా రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డికి ఉపాధిహామీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర వింగ్ ఉపాధి హామీ సిబ్బంది పిలుపు మేరకు గత 3 నెలల నుండి పెండింగ్ జీతాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలను ధరించి శాంతియుత నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీవో శివలింగయ్య, టీఏ రాజు, సుధాకర్, మక్కన్న, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలోని ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, నిజామాబాద్ ఎంపీ అరవింద్

ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బీజేఎల్పీ నేత ఏలేటి

నిర్మల్ అర్బన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ముఖ్య నాయకులతో సమావేశంలో పాల్గొని, ఎన్నికల పోలింగ్, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

డీడీఎన్ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



జిల్లా అధ్యక్షుడు యోగేష్‌కుమార్‌శర్మను సన్మానిస్తున్న సభ్యులు

నిర్మల్ రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో నిర్మల్ జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత రెండు నెలలుగా పెండింగ్ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా జిల్లా సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు యోగేష్ కుమార్ శర్మకు సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ధూప దీప నైవేద్య అర్చకులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, మహంతయ్య, జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కులకర్ణి, జిల్లా గౌరవ అధ్యక్షుడు నరేష్, సమాచార అధికార ప్రతినిధి నరసింహస్వామి, రాష్ట్ర నాయకులు రమణ, ఆయా మండలాల అధ్యక్షులు, అర్చక సభ్యులు పాల్గొన్నారు.

వాహనదారులు అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

దస్తురాబాద్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని ఏఎస్సై లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆటో డ్రైవర్లు ఆటోలలో నిర్దేశిత సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. వాహనాలను పరిమిత వేగవంతో నడపాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ కాగితాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఇందులో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అద్దె గదిలో డీఆర్ డిపో భవనం



డీఆర్ డిపోలో బియ్యం కోసం ఎదురు చూస్తున్న వినియోగదారులు



మండల కేంద్రంలో డీఆర్ డిపోకు సంబంధించిన ఖాళీ స్థలం

- సొంత స్థలం కరువు
- రేషన్ వినియోగదారులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని ఐటీడీఏ అధికారులు



• సొంత భవనం నిర్మించాలి

మండల కేంద్రంలో డీఆర్ డిపో సొంత భవనం లేకపోవడంతో వినియోగదారులకు ఇబ్బందులు అవుతున్నాయి. అధికారులు స్పందించి సొంత భవనం నిర్మించి తొమ్మిది రకాల నిత్యవసర వస్తువుల ను వినియోగదారులకు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి.

- నేతుల గంగన్న, తలమడుగు

తలమడుగు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రజలకు నిత్యావసర సరుకులు అందించేందుకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డీఆర్ డిపో (నిత్యవసర సరుకులు నిల్వఉంచే కార్యాలయం)కు సొంత భవనం లేక అద్దె భవనంలో కొనసాగడంతో నిత్యావసర వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండల కేంద్రంలో డీఆర్‌డిపోకు సొంత స్థలం ఉన్నా అధికారులు మాత్రం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రంలో నూతన భవనం నిర్మించాలని గతంలో మాజీజడ్పీటీసీ గణేష్‌రెడ్డి, తలమడుగు మాజీసర్పంచ్ కరుణాకర్‌రెడ్డిలు సంబంధిత ఐటీడీఏ అధికారులకు విన్నవించినా ఇప్పటి వరకు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదు. దీంతో డీఆర్‌డిపో అద్దె భవనంలో కొనసాగడంతో వినియోగ దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రేషన్‌కోసం వచ్చిన వినియోగదారులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ గంటల తరబడి బియ్యం కోసం ఎదురు చూస్తున్నారు. అంతేకాకుండా అద్దె భవనంలో కనీస మౌలికవసతులు లేకపోవడంతో వర్షానికి బియ్యం తడిసి ముద్దఅవుతున్నాయని డీఆర్ డిపో సిబ్బంది వామన్ తెలిపారు. మండల కేంద్రంలో దాదాపు మండల కేంద్రంలో దాదాపు 15 వేల వరకు రేషన్ కార్డుల లబ్దిదారులు ఉన్నారు. కాగా సొంత భవనం లేకపోవడంతో డిపోలో కేవలం బియ్యం మాత్రమే విక్రయిస్తున్నారు. సొంత భవనం ఉంటే బియ్యంతో పాటు తొమ్మిదిరకాల నిత్యావసర వస్తువులను డీఆర్ డిపో ద్వారా వినియోగ దారులకు తక్కువ ధరకే విక్రయించే అవకాశం లభిస్తుంది. ఇకనైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో డీఆర్‌డిపో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆధ్యాత్మిక వైభవంగా నాగోబా ఆలయం

భక్తి



గోవాడ్‌లోకి వస్తున్న మెస్రం వంశీయులు కోడళ్లు



నాగోబాను మొక్కుతున్న భక్తులు

- నాగోబా సన్నిధిలో బేటింగ్
- నేడు పెర్సాపేన్, బాన్‌పేన్‌లకు పూజలు
- రేపు నాగోబా దర్బార్

ఇంద్రవెల్లి, జనవరి 29 (ఆంధ్ర జ్యోతి): ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి మెస్రం వంశీయులు మహాపూజ నిర్వహించిన అనంతరం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం నాగోబా సన్నిధిలో కొత్త కోడళ్లకు పరి చయ కార్యక్రమం (బేటింగ్) నిర్వహిం చారు. అనంతరం మెస్రం వంశీయు లు పెద్దల సమక్షంలో సతీక్ దేవత, నాగోబాను దర్శించుకున్న తర్వాత మెస్రం వంశీయుల పెద్దల ఆశీస్సులు పొందిన తరువాత కోడళ్లుగా స్వీకరించి వారికి గోవాడ్‌లో ప్రవేశం కల్పించారు. 22 కితల కు చెందిన కొత్తకోడళ్లు బుధవారం ఉదయం గోవాడ్ నుంచి కోనేరు నీటిని తీసుకొచ్చి గోవా డ్‌ని శుద్ధి చేశారు. 22 కితల వారీగా సేకరించిన నవదాన్యాలతో నైవేద్యాలు తయారు చేశారు. కితల వారీగా 22 పొయ్యిలు ఏర్పాటు చేసుకుని సంప్రదాయ వంటకాలు జొన్నగట్కాను వండి నాగోబా నైవేద్యాలు సమర్పించి కొత్త కోడళ్లు ఉపవాస దీక్షలు విరమించి కితల వారీగా సహపంక్తి భోజనాలు చేశారు. గురువారం నాగోబా ప్రధాన ఆలయం వెనుక పెర్సాపేన్, బాన్ పేన్‌లు చేయనున్నారు. కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు పటేల్, మెస్రం చిన్ను పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావు, కటోడ మెస్రం కోసు, కటోడ మెస్రం కోసేరావు, ప్రర్ధాంజీ మెస్రం దాదారావ్, మెస్రం తిరుపతి, మెస్రం నాగనాథ్, మెస్రం తుకారం, మెస్రం హన్మంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



జాతరలో ఫిర్యాదుల విభాగంలో జనం

• ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

జాతరకు వచ్చే ఆదివాసీ గిరిజనులు తమ సమ స్యలను అధికారుల దృష్టికి తేవడానికి ఫిర్యాదుల విభా గాన్ని ఏర్పాటు చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఫిర్యా దులు స్వీకరించ డానికి అధికారులు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేశారు.

ట్యాంకు ఉన్నా... ప్రయోజనం సున్నా


- పట్టించుకోని అధికారులు
- ఉట్నూర్ మండలం రాజుగూడ గ్రామంలో తాగునీటి ఇబ్బందులు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఉట్నూర్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : లక్షలాది రూపాయలతో గ్రామీణ గిరిజనులకు రక్షిత నీరు అందించడానికి ట్యాంకు నిర్మించిన గిరిజనులకు ప్రయోజనం కలగడంలేదు. ఉట్నూరు మండలంలోని దొంగ చింత పంచాయతీ పరిధిలోని రాజుగుడా గిరిజన గ్రామంలో 20 కోలాం గిరిజన కుటుంబాలు జీవిస్తున్నాయి. అన్ని గ్రామాలకు మంచినీరు అందించడానికి దశాబ్దాకాలం నిర్మించిన విధంగానే మిషన్ భగీరథ పథకం ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి 20 వేల లీటర్ల నీరు అందించే ట్యాంకు నిర్మించారు. గ్రామంలో అక్కడక్కడ కుళాయిలను సైతం ఏర్పాటు చేశారు. కుళాయిలు చెడిపోగా ట్యాంకు నీరు అలంకారప్రా యంగా మారింది. దీంతో గిరిజనులు గ్రామంలో ఉన్న రెండు బోరుబావులపై ఆధారపడి జీవిస్తు న్నారు. మంచినీరు అందించే బోరుబావి చేనులలో దూరంగా ఉండగా, మరో బోరుబావిని గ్రామానికి ఎదురుగా వేయించారు. గ్రామానికి దగ్గరగా బోరుబావి ఉందని సంబర పడిపోయిన గిరిజనులు అందులో వచ్చే నీళ్లు చూసి నివ్వెరపోయారు. బోరు బావిలో చిలుము నీరు వస్తుండడంతో తాగలేక పోతున్నామని, బోరు వేసినా లాభం లేక పోయిందని గిరిజనులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల సమస్యలు మండల స్థాయి అధికారులకు సైతం చేరడం లేదు. బోరు బావుల మరమ్మతుల పనులు మండల పరిషత్ అధికారులకు ఉండడంతో గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు సైతం చేసేది లేక నిమ్మకుండిపోతున్నారు. మండల పరిషత్ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ప్రాంతాల సమస్యలను పరిష్కరించే దిశగా చూడాలని గిరిజనులు కోరుతున్నారు.



రాజుగూడలోని మిషన్ భగీరథ ట్యాంకు



మంచినీరు అందించే బోరుబావి

మంచి నీటి సమస్యను పరిష్కరించాలి



● సీడాం తుకారాం, రాజుగూడ

కోలాం గిరిజన కుటుంబాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు చేపడుతున్నామని ప్రకటిస్తున్న అధికారులు తగిన విధంగా చర్యల తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. ఇందుకు ఇక్కడి తాగునీటి సమస్యను పరిష్కరించకపోవడమే నిదర్శనం. వెంటనే అధికారులు ముందుగా కోలాం గిరిజనులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బోరుబావిలో చిలుము నీరు వస్తుండడంతో ఎవరికి చెప్పిన ప్రయోజనం కలగలేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తాగునీటిసమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం



● శ్రీనివాస్, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

రాజుగూడా గ్రామంలోని మంచినీటి సమ స్యను పరిష్కరిస్తాం. మండల ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్‌ను పురమాయించి ట్యాంకు ద్వారా నీరు వచ్చేలా కృషిచేస్తాం. బోరు బావిలో పైపులైన్లు చెడిపోతే కూడా చిలుము నీరు వచ్చే అవకాశం ఉంటుంది. గ్రామకార్యదర్శికి సూచిస్తాను. వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటాం.

చిన్న ఉపాయం... తెచ్చెను ఆదాయం..

ఫొటో న్యూస్



ఫోన్లు చార్జింగ్ పెడుతున్న దృశ్యం

కేస్లాపూర్ నాగోబా జాతర అట్టహాసంగా ప్రారంభంకాగా జాతర వేడుకలు స్థానిక గిరిజనులకు ఆదాయాన్ని సైతం అందిస్తోంది. కేస్లాపూర్‌లో నివాసముండే ఓ ఆదివాసీ యువకుడి ఇంటికి సుదూర ప్రాంతాల నుంచి బంధుగణం ప్రతియేటా వచ్చేవారు. వారి సెల్‌ఫోన్‌ల చార్జింగ్‌కు ఇబ్బంది అవుతుందని గమనించిన సదరు యువకులు ఆలోచన వచ్చిందే తడవుగా తన ఇంటి ముందే చిన్నపాటి సెల్‌ఫోన్ చార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేసుకున్నాడు. ఒక్కఫోన్ చార్జింగ్ కోసం రూ.20 తీసుకుంటున్నానని, గత మూడేళ్లుగా జాతర రోజుల్లో ఉపాధి లభిస్తుందని చెబుతున్నాడు .ప్రతియేటా పదివేల రూపాయల ఆదాయం లభిస్తుందని పేర్కొన్నాడు. స్థానికంగా ఉండే సమస్యలకు వినూత్న పరిష్కారాలు ఆలోచిస్తే ఎటువంటి వ్యాపారమైనా విజయవంతమవుతుందని నిరూపిస్తున్నాడు.

(ఆంధ్రజ్యోతి ఆదిలాబాద్ స్టాఫ్‌ఫోటోగ్రాఫర్)

సదల్‌పూర్ భైంరాందేవ్, మహాదేవ్ ఆలయాల్లో పూజలు



పూజలు చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్, జనవరి29 (ఆంధ్రజ్యోతి): బేల మండలం సదల్‌పూర్ గ్రామంలోని భైంరాందేవ్, మహాదేవ్ ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది‌శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సదల్‌పూర్ జాతర ముగింపు సందర్భంగా ఆయన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు ఆయ నకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో కొలువుదీరిన భైంరాందేవ్ మహాదవ్‌లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కంది‌శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు బేల మండల నాయకులు తదితరులున్నారు.

నిరసనల మధ్య ముగిసిన సర్వే

- ఇందిరమ్మ ఇళ్ల జాబితాపైకన్నెర్ర చేస్తున్న జనం
- అద్దెకు లేకున్నా తప్పుడు వివరాలు నమోదు
- న్యాయం చేయకుంటే ఆందోళనలే



తాంసి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు ఆద్యాంతం ఆందో ళనలతో ముగిశాయి. ఈనెల 21 నుంచి తాంసి మండలంలో నిర్వహిం చిన గ్రామసభలో అనేక మంది ప్రజలు అధికారులను నిలదీశారు. ఇం దిరమ్మ ఇళ్లపై చేసిన సర్వే తప్పుల తడకగా ఉందని మండిపడ్డారు. అద్దెకు లేకున్నా అద్దెకు ఉన్నట్లు జాబితాలో నమోదు చేయడం ఏ మేరకు సమంజసమని నిలదీశారు. గ్రామసభలకు వచ్చిన అధికారులకు సమస్యలను విన్నవిస్తే పట్టించుకోకపోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. సాక్షాత్తు తాంసి మండల కేంద్రంలో సైతం ఇలాంటి సం ఘటన చోటు చేసుకుంది. గ్రామంలో ఏర్పా టు చేసిన గ్రామసభలో పలువురు ప్రజలు అధికారులను నిలదీశారు.

● ఇదేమి సర్వే ?

ఉద్యోగులకు, భూములు ఉన్న వారికి ఎలా ఇందిరమ్మ ఇళ్ళల్లో అవకాశం కల్పిస్తారంటూ మండిపడ్డారు. దీంతో వచ్చిన అధికారులు సమాధానం చెప్పకుండానే వెనుతిరిగి వెళ్లడం ప్రశ్నార్థకంగా మారింది. ఇందిరమ్మ సర్వేచేసిన ఉపాధి పథకం సిబ్బంది తప్పుల తడకగా చేసినట్లు నిర్ధారణ జరిగింది. వెంటనే తప్పులు లేకుండా అర్హులైన వారిని గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే పొన్నారి, కప్పర్ల, వడ్డాది, గోట్కూరి గ్రామాలలో గ్రామసభలను బహిష్కరించే ప్రయత్నం చేశారు. మండల అధికారులు తప్పిదం వల్లే ఇలా జరిగిందని వాపోతున్నారు. వెంటనే అర్హులైన వారి జాబితాను విడుదల చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. తాంసి మండల కేంద్రంలో సుమారు 800 మంది ఇల్లు లేని వారు ఉంటే అందులో కేవలం 430 వరకు మా త్రమే సర్వేలిస్టులో పేర్లు వచ్చాయి. దీంతో ఆ గ్రామస్తులు తీవ్రస్థాయిలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జరిగిన అన్యాయంపై నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తప్పులు లేకుండా జాబితాను తయారు చేయాలని, మొదటి ప్రయత్నంలో ఎలాంటి భూములు కాని, ఆదాయం కాని లేని వాళ్ళకు చోటు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

● ఫ్లెక్సీలో ఫొటో రగడ..

గ్రామసభలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో లేకపోవడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. కప్పర్ల, పొన్నారి గ్రామాల్లో గ్రామసభలను బహిష్కరించారు. ప్రొటోకాల్ ఎందుకు పాటించడం లేదు అంటూ అధికారులపై మండిపడ్డారు. ముమ్మాటికీ ఇది అధికారుల తప్పిదమేనని వాపోతున్నారు. ఇవి ప్రజాపాలన గ్రామ సభలా లేక కాంగ్రెస్ కార్యకర్తల సభలా అని నిలదీశారు. మొత్తం మీద నాలుగురోజుల పాటు కొనసాగిన తాంసి మండలంలోని గ్రామసభలు అరుపులు, కేకలు, బహిష్కరణలు అధికారులపై మండిపాట్లతో ముగిశాయి.

● ముఖ్యమంత్రిని కలవనున్న నాయకులు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తాంసి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు నాయకుల సహాయంతో కలవనున్నట్లు పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము అన్యాయానికి గురయ్యామని, మళ్ళీ అదేరీతిన అధికారులు జాబితాలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమకు అన్ని విధాల అవకాశాలు కలుగుతాయని ఆశపడ్డామని, కాని ఇంతటి ఘోరం జరుగుతుందని ఊహించలేదని పేర్కొంటున్నారు. వాస్తవానికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, ఉపాధిహామీ పథకంలో చోటు, ఈ కార్యక్రమాలలో తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. పూట గడవని పరిస్థితిలో ఉన్న తమకు ఏ ఒక్క పథకం కూడా అవకాశం కల్పించకపోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవిస్తామని పేర్కొంటున్నారు.

ముగిసిన పూసాయి ఎల్లమ్మ మహాజాతర



పూసాయి కోనేరులో స్నానం ఆడుతున్న భక్తులు చిన్నారులు

● మొక్కులు తీర్చుకున్న మహిళలు, భక్తులు

జైనథ్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పూసాయి గ్రామంలోని రేణుకా మాత (ఎల్లమ్మ) మహాజాతర పుష్యమాసం నుంచి మాఘమాసం వరకు నెలరోజుల పాటు జరిగిన పూసాయి ఎల్లమ్మ మహాజాతర బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాతోపాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి వందలాది మంది మహిళలు భక్తులు హాజరై మేకలు, కోళ్లను బలి ఇచ్చి ఎల్లమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, భక్తులు కోనేరులో స్నానం ఆడారు. ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండాలని ఎల్లమ్మ తల్లికి నైవేద్యాలను సమర్పించి వేడుకున్నారు.



పూసాయి ఎల్లమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పిస్తున్న మహిళలు

వేసవిలో అంతరాయం లేని విద్యుత్

నిర్మల్ రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : వేసవికాలంలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు టీజీ ఎన్‌పీడీసీఎల్ నోడల్ ఆఫీసర్ కేఎస్ గుప్తా తెలిపారు. బుధవారం రోజు పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీ ఎన్‌పీడీసీఎల్ నిర్మల్ సర్కిల్, టీజీ ట్రాన్స్‌కో అధికారులతో వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని పలు ముందస్తు ఏర్పాట్ల కోసం పలు సూచనలు చేశారు. ఏదైనా ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్ లోడ్‌తో ఫెయిల్ అయితే పెద్ద కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చి పంట ఎండిపోకుండా కాపాడాలన్నారు.



వసంతపంచమికి పకడ్బందీ ఏర్పాట్లు

- తిరుపతి ఘటన నేపథ్యంలో బాసరలో హై అలర్ట్
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా, అపశ్రుతులకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు
- ఇప్పటికే పలుమార్లు జిల్లా ఉన్నతాధికారుల సమీక్షలు
- ఏర్పాట్లను పరిశీలించిన ముథోల్ ఎమ్మెల్యే రాంరావు పటేల్
- నేడు బాసరకు మంత్రి సీతక్క రాక

బాసర, జనవరి, 29 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ అమ్మవారి జయంతి ఉత్సవమైన వసంతపంచమి వేడుకలకు ఈ సారి అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుపతితో పాటు పలు చోట్ల వేడుకల్లో అపశ్రుతులు జరుగు తున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ అభి లాష అభినవ్ ఆదేశాల మేరకు భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి పలు మార్లు బాసర వచ్చి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు అదేవిధంగా జిల్లా ఎస్పీ జానకీషర్మిల బాసరలో పర్యటించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఒక పక్క జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకదృష్టి సారిం చగా మరోపక్క ప్రజా ప్రతినిధులు కూడా బాసరలో ఈసారి వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని భావి స్తున్నారు. ముథోల్ ఎ మ్మెల్యే రాంరావు పటేల్ నెలరోజుల ముందు నుంచే ఆలయ అధి కారులను అప్రమత్తం చేస్తున్నారు. వచ్చిన యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఉత్సవాల ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఉత్సవాల సందర్భంలో రెగ్యులర్ ఈవో లేకపోవడం, తలెత్తుతున్న ఇబ్బందులు, పరిపాలన పరంగా ఇబ్బందులు మంత్రుల దృష్టికి ఇ తర ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలి సిందే.



బాసరలో పర్యటించిన ఎమ్మెల్యే రామరావు పటేల్

ముథోల్ ఎమ్మెల్యే రాంరావు పటేల్ బుధవారం బాసర వచ్చారు. వసంత పంచమి వేడుకల నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో రెండు గంటల పాటు తిరిగి ఏర్పాట్ల గురించి ప్రతి విషయాన్ని ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. అతిథిగృహంలో ఆలయ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. పసిపిల్లలతో సుదూరు ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావద్దని ఆదేశించారు.

నేడు బాసరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క రాక

ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క గురువారం బాసర వస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్ల గురించి స్థానిక దేవస్థాన అతిథిగృహంలో అన్నిశాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం తీసుకుంటారని వెల్లడించారు. మంత్రి పర్యటనతో అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లపై రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. గతంలో ఏర్పడ్డ లోపాలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సారి మెరుగ్గా ఏర్పాట్లు చేసేందుకు స్థానిక అధికారులు ప్రణాళికలు రూపొందించుకున్నారు.

మందకొడిగా ఉత్సవాల ఏర్పాట్లు

రెగ్యులర్ ఈవో లేకపోవడం, ఆదిలాబాద్ అధికారికి ఇన్‌చార్జీ బాధ్యతలు ఇవ్వడంతో ఈ సారి ఉత్సవాల ఏర్పాట్ల పనులు మందకొండిగా సాగుతున్నాయి. 1వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఈ సారి చివరి రెండు రోజులు పెద్దసంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. అక్షర శ్రీకార పూజల కోసం శుభ ముహూర్తాలు ఉండడంతో రెండు రోజుల పాటు వేలాది మంది భక్తులు రానున్నారు. వచ్చే యాత్రికులకు ఎప్పటిలాగే ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ వివిధ పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. అధికారుల ప్రత్యేక దృష్టిలో ఇప్పుడు జరుగుతున్న ఏర్పాట్ల ప నులు విస్తరించే అవకాశం ఉంది. మరిన్ని అదనపు ఏర్పాట్లు చేసే సూచనలున్నాయి. జరుగుతున్న పనులే నెమ్మదిగా జరగడంతో అదనపు పనులకు సమయం పట్టే అవకాశం ఉంది. ఉత్సవాల ప్రారంభానికి రెండు, మూడు రోజులు మాత్రమే గడువుంది. ఇంకా క్యూలైన్ల నిర్మాణం, విద్యుత్ దీపాల ఏర్పాట్లు, ఇతర పనులు సగం కూడా పూర్తి కాలేదు. ఆలయ ఈవో లేకపోవడంతో పర్యవేక్షించేవారు లేరు. ఇంజనీరింగ్ అధికారులు కూడా అందుబాటులో లేరు. ఉన్న సిబ్బంది రోజువారీగా వచ్చే భక్తుల సేవలకే పరిమితమవుతున్నారు. మిగి లిన రెండు, మూడు రోజుల్లో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తే తప్ప ఉత్సవాల కంటే ముందుగానే పనులు పూర్తి అయ్యే పరిస్థితి లేదు.

గత ఉత్సవాల్లో సమస్యలు ఎదుర్కొన్న భక్తుల సూచనలు ఇవే..

- క్యూలైన్లలో భక్తులు నాలుగు నుంచి 8 గంటలు వేచి ఉంటారు. కూర్చోవడానికి కనీసం బెంచీలు కూడా క్యూలైన్లలో ఉంచడం లేదు.
- క్యూలైన్ల మధ్యలో అత్యవసర పరిస్థితుల్లో భక్తులు మల, మూత్రశాలలకు వెళ్లే విధంగా ఎమర్జెన్సీ ఎక్సిట్ పాయింట్‌లను క్యూలైన్‌లలో ఏర్పాటు చేయాలి.
- ప్రతి క్యూలైన్లలో తాగునీటి వసతితో పాటు షుగర్ పేషంట్‌లను దృష్టిలో ఉంచుకొని అల్పాహారం అందించాలి
- పిల్లలకు పాలు, బిస్కెట్‌ల పంపిణీని మొక్కుబడిగా కాకుండా క్యూలైన్ల వెంబడి ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంచాలి.
- వచ్చిన యాత్రికులకు సమాచారం తెలుసుకునేందుకు అక్కడక్కడ సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలి.
- ఆలయానికి దూరంగా రెండు కిలోమీటర్ల దూరంలోనే ప్రైవేటు వాహనాలను నిలిపివేస్తున్నారు. అక్కడి నుండి ఆలయానికి భక్తులు చేరుకునే విధంగా రవాణా సౌకర్యం దేవస్థానం ఏర్పాటు చేయాలి.
- రద్దీని దృష్టిలో ఉంచుకొని గోదావరి నుంచి ఆలయం వరకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలి
- ప్రసాద విక్రయ కౌంటర్‌లను ఆలయ పరిసరాల్లో ఒకే చోట కాకుండా రెండు, మూడు చోట్ల ఏర్పాటు చేయాలి.

31న వెదురు కర్రల బహిరంగ వేలం

ముథోల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముద్గల్ గ్రామ శివారులో గల ప్రభుత్వ ఉద్యానవనంలో ఉన్న వెదురు కర్రలను (ప్రభుత్వ మోడల్ బాంబు ఫారం) ఈ నెల 31న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉద్యానవన అధికారి బీవీ. రమణ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వ్యక్తులు ధరావత్ 5,000 చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలం దక్కించుకున్న వారు ఫిబ్రవరి 20 తేదీ లోపు మొత్తం డబ్బులను చెల్లించాలన్నారు.

శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

జిల్లా విద్యాధికారి రామారావు



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి

నిర్మల్ రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిట్యాల, అనంతపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పదవతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించటం దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులుకృషి చేయాలని సూచనలు చేశారు. హాజరు కాని విద్యార్థుల ఇంటికి వెళ్లి పాఠశాలకు హాజరు అయ్యేటట్లు చూడాలని, ఇంటి వద్ద చదువుకునే విషయంపై ఆరా తీయాలని, ప్రతి రోజు స్లిప్ టెస్టులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, నర్సయ్య, కుమార్, వహీద్, సంతోష్, భూమన్న, అనూష పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకరణాల అందజేత

లోకేశ్వరం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మన్మత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులను జే. నారాయణ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు నవీన్, కృష్ణ, అనిల్, రాజేందర్, సందీప్‌లు విద్యార్థులకు అందజేశారు.

గ్రామ పంచాయతీల్లో పర్యటించిన డీపీవో



గ్రామంలోని డ్రైనేజీ పరిశీస్తున్న డీపీవో

లోకేశ్వరం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిష్టాపూర్, లోకేశ్వరం, నరసింహనగర్ తాండ, సేవాలాల్ తాండ గ్రామ పంచాయతీల్లో డీపీవో శ్రీనివాస్ బుధవారం పర్యటించారు. గ్రామాల్లో గల పారిశుద్ధ్య కార్యకలాపాలు, పల్లె ప్రగతి పనులు, నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. నర్సరీలలో పెరిగే మొక్కలు ఎండిపోకుండా ప్రతీ రోజు నీరు అందించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటిస్తూ గ్రామంలో ప్రతి వార్డు తిరుగుతూ ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈయన వెంట లోకేశ్వరం ఎంపీవో సల్మాన్ రాజు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీరోజు నర్సరీలోని మొక్కలకు నీరు పోయాలి

నర్సాపూర్(జి), జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుస్లి గ్రామ నర్సరీని బుధవారం డీఎల్పీవో రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎండాకాలం సమీపిస్తున్నందున నర్సరీలో మొక్కలను ఎండిపోకుండా చూసుకోవాలన్నారు. గ్రీన్‌షెడ్లను ఏర్పాటు చేసి మొక్కలకు మూడు పూటలా నీరు పట్టాలని ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు.

గంజాల్ టోల్ ప్లాజా కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

సోన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గంజాల్ టోల్ ప్లాజాలో పని చేస్తున్న కార్మికులకు కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్న టోల్ ప్లాజా యాజమాన్యం కార్మికుల పట్ల అవలంబిస్తున్న వైఖరి గురించి ఎంపీ గోడం నగేష్ ఫోన్‌లో మాట్లాడారు. టోల్ ప్లాజా కార్మికుల సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వివరిస్తానని, కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. బీజేపీ నాయకులు పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కమల్‌నయన్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బీజేపీ మండల అధ్యక్షులు మారగంగారెడ్డి తదితరులు ఉన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి మృతి

సారంగాపూర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల బోరింగ్ తాండకు చెందిన జాదవ్ సంజీవ్(22) అనే వ్యక్తి బుధవారం పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంజీవ్ మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ సభ్యులు మానివేయాలని మందలించడంతో పురుగుల మందు తాగాడు. నిర్మల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రవాణాశాఖ అధికారులు కలెక్టర్‌కు పూలమొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి జిల్లాను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు చర్యలను చేపట్టడం ద్వారా 23 ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. హెల్మెట్ లేని డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసుశాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంగ్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. భద్రత నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడికి కచ్చితంగా వాహనబీమా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగితే బాధిత కుటుంబాలకు బీమాతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, వాహనదారులందరికీ బీమా లైసెన్స్ కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 'గిఫ్ట్ ఎ హెల్మెట్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు వేడుకలు, పండుగలలో బహుమతులు, మిఠాయిలకు బదులుగా సోదరులకు హెల్మెట్‌లను బహుమతిగా ఇవ్వాలన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి కలెక్టర్, ఇతర అధికారులు కలిసి హెల్మెట్‌లను అందజేశారు. జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకీషర్మిల, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేందర్‌రెడ్డిలు, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ, ఆటో యూనియన్ అధ్యక్షుడు మల్లేష్ నిర్మల్ పట్టణ తహసీల్దార్ రాజు, డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు, ఎన్‌సీసీ విద్యార్థులు, డ్రైవర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



హెల్మెట్‌ను అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ

చెరువు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

చెరువు భూములను కబ్జా చేస్తే కఠినచర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌అధికారులను బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో చెరువుల సంరక్షణ, ఇసుక, గంజాయి అక్రమ రవాణా నియంత్రణ, పోక్సో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, మాదక ద్రవ్యాల నియంత్రణ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెరువుల స్థితిగతులను పరిశీలిస్తూ వాటిని పరిరక్షించాలన్నారు. చెరువులు ఆక్రమణకు గురైనట్లు తెలిస్తే వెంటనే ఆక్రమణలను తొలగించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో అనుమతులు లేని భవనాలను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 లోపు మాత్రమే ఇసుక తవ్వకం, రవాణాను అనుమతి ఇవ్వాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసిన, అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచిన జరిమానాలు విధించడం, లైసెన్స్‌లను రద్దు చేయడం, ట్రాక్టర్లను, జేసీబీలను జప్తు చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. మొరం అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. జిల్లాలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్‌కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణితో కేసుల సత్వర పరిష్కారం

- ఎస్పీ డా. జానకీ షర్మిల



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ డా. జానకీ షర్మిల

భైంసా, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పోలీసుశాఖ సేవలను ప్రజలకు మరింత చేరువగా తీసుకవచ్చే క్రమంలో వారానికి ఒక పర్యాయం నిర్వహించే ప్రజావాణి ద్వారా కేసులు సత్వరంగా పరిష్కరిస్తున్నామని జిల్లా ఎస్పీ డా.జానకీషర్మిల పేర్కొన్నారు. బుధవారం భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. అర్జీదారుల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించి సంబంధిత దరఖాస్తులను ఆయా పోలీసు స్టేషన్ ఎస్ఐలకు నివేదించి పరిష్కరించే ప్రక్రియలపై దిశ, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. జానకీ షర్మిల మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పోలీసు శాఖ సేవలను వినియోగించుకోవాలని కోరారు. పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛందంగా చట్టప్రకారం పోలీసు సేవలను పొందాలన్నారు. శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు జిల్లా పోలీసుశాఖ ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.

ప్రతిభచూపిన ఉద్యోగులకు ప్రశంసల ప్రదానం



ప్రశంసాపత్ర గ్రహీతలతో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

నిర్మల్ రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : పనిలో ప్రతిభ చూపిన ఆర్టీసి ఉద్యోగులను ప్రసంసా పత్రాలు ప్రదానం చేసి, శాలువాలతో సత్కరించారు. మంగళవారం మంచిర్యాల డిపో ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సోలోమన్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రత మాసోత్సవం కార్యక్రమంలో నిర్మల్ డిపోకు ఉద్యోగులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రోషాఖాన్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రాణం పోతే తిరిగి రాదని, అందరూ రోడ్డు భద్రత రూల్స్ పాటించాలని, ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్టీసీ కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రోషాఖాన్ అన్నారు. నిర్మల్ డిపో మొదటి స్థానానికి కృషి చేసిన అసిస్టెంట్ మేనేజర్ ఐ రాజశేఖర, బెస్ట్‌కంట్రోలర్ అంజయ్యలను ప్రగతి చక్ర అవార్డుతో సత్కరించారు. బస్సులు నడుపుతూ 30 సంవత్సరాల సర్వీస్‌లో ఎలాంటి ప్రమాదం జరుగకుండా డ్రైవింగ్ చేసినందుకు ఏఎస్. నారాయణ, నర్సయ్య, జోగు రాజేశ్వర్, అసాదుల్లా, అలీం, హనుమంతు, అద్దె బస్ డ్రైవర్లు దశరథ్, రఫీలకు ప్రమాద రహిత అవార్డులను, అత్యుత్తమ ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లు కే. మల్లేష్, రాజన్న, హెల్పర్ శ్యామ్‌లకు ప్రగతి చక్ర అవార్డులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం ప్రణీత్, మంచిర్యాల డిపోమేనేజర్ జనార్ధన్, ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన, ఆసిఫాబాద్ డిపో మేనేజర్, భైంసా డిపో మేనేజర్ జి.హరిప్రసాద్ పాల్గొన్నారు.

పామ్ ఆయిల్ తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన వన శాఖాధికారి



ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి

ముథోల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ పరిధిలోని బాసర, ముథోల్, తానూర్, భైంసా మండలాల్లోని ఆయిల్‌పామ్ నాటిన రైతుల తోటలను బుధవారం ఉద్యాన వనశాఖ అధికారి బీవీ. రమణ సందర్శించినట్లు తెలిపారు. ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ ద్వారా ఇచ్చిన ఆయిల్ పామ్ మొక్కలు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను రైతు క్షేత్రాలకు వెళ్లి పరిశీలించారు. మండలాల వారీగా భైంసా డివిజన్‌లోని కొన్ని మండలాల్లో రైతుల తోటలను సందర్శించి, వారి అవగాహన, సంబంధిత రాయితీ వివరాలు తెలియజేశారు. ఆయిల్ పామ్ నాటిన రైతు తోటలో ఆయిల్ పామ్ పంటపై చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై క్లుప్తంగా వివరించారు. ఆయిల్ పామ్‌లో పెట్టిన మొదటి సంవత్సరం నుంచి 30నెలల వరకు వచ్చిన పూత గెలలను తొలగించాలని తెలియజేశారు. మూడు సంవత్సరాలు పూర్తయిన తోటలో వచ్చే సంవత్సరం క్రాప్ వస్తాయని ఆయిల్ పామ్ పంటలకు వచ్చే చీడపీడలు, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు. అలాగే కొత్తగా ఆయిల్ పామ్ పెట్టుకునే రైతులకు అవకాశం ఉందన్నారు. ఒక ఎకరానికి 50 మొక్కలకు రైతు రూ.1,000 డీడీ రూపంలో కట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఒక ఎకరానికి రూ. 4,200ల చొప్పున నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం ద్వారా రైతుకు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాల గురించి తెలియజేశారు. జిల్లా ఉద్యానశాఖ అధికారితో పాటు ఉద్యానశాఖ అధికారి జావిద్ పాషా, భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ ఆడెపు శేఖర్, ఆయిల్‌పామ్ క్లస్టర్ అధికారులు, రైతులు రాజశేఖర్‌రెడ్డి, నాళం నర్సయ్య, మచ్చేందర్, పప్పు పటేల్, ఆయా మండలాల రైతులు పాల్గొన్నారు.

వై జంక్షన్‌ను సందర్శించిన అధికారులు

సోన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడ్తాల్ వై జంక్షన్ వద్ద అండర్ బ్రిడ్జి రహదారిని బుధవారం నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి, ఆర్టీవో దుర్గాప్రసాద్, తహసీల్దార్ మల్లేష్‌లు సందర్శించారు. ఆర్మూర్ నుంచి నిర్మల్ వైపుకు వచ్చే వాహనాల దారి మళ్లింపు మ్యాప్‌ను వేసుకున్నారు. సమస్య పరిష్కారం కోసం నివేదికను పై అధికారులకు పంపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ రాజనర్సయ్య, బర్మదాస్, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.